Regd No. N. M. 3813

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

102465

సంపుటము ౧౭ ● చిత్రభాను అధిక జ్యేష్ఠ బ॥ ౬ గురువారము ● సంచిక ౬

చేకియాంగ్ ప్రధాననగరమునుండి చైనాసేనలనిష్క్రమణము

జపానీయులు తుదకు విషవాయువుల బాంబులువేయుట

ఖార్కోవురంగంలో జర్మనుల వేగము తగ్గుట

[illegible]

బర్మా

[illegible]

చైనా

[illegible]

వాంఘాయీలో జపానుకుద్రోహము

[illegible]

ఆస్ట్రేలియా

[illegible]

పసిఫిక్ వార్ కౌన్సిల్

[illegible]

రష్యా

[illegible]

లిబియా

[illegible]

స్పెయినువారోర్లు

[illegible]

ప్రత్యేకవార్తలు

[illegible]

నిజాం రాష్ట్ర నవమాంధ్ర మహిళా సభ

కార్యక్రమ వివరణము

నిజాంరాష్ట్ర నవమాంధ్రమహాసభతో పాటు ధర్మవరంలో మహిళాసభకూడజరిగిందిశుక్రవారం నాడుమధ్యాహ్నం రైలులో హైదరాబాదునగరం నుంచి అధ్యక్షురాలైనశ్రీమతిరంగమ్మ ఓబల్‌రెడ్డి గారు స్వాగతసంఘ కార్యదర్శినీ సీతాకుమారి గారు మరికొందరు ప్రతినిధురాండ్రు వరంగల్లునకు వచ్చిరి. ఇక్కడ శ్రీమతి టి-వి-రమణమ్మగారి అధ్యక్షత క్రింద ఆహ్వానసంఘమువారందరును వారిని ఎదుర్కొని "ఆంధ్రనగరమునకుతీసుకువచ్చి శ్రీలకొరకేర్పరచిన ప్రత్యేక శిబిరములో విడిదిఏర్పర చారు.

శనివారంనాడుమధ్యాహ్నము అధ్యక్షురాలికి ఊరేగింపుజరిగెను-అలంకృతమైనమోటారులో అధ్యక్షురాలు, ఆహ్వానసంఘాధ్యక్షురాలు, రమణమ్మగారు, కార్యదర్శినీ సీతాకుమారి గారు పుష్పమాలాలంకృతలైయుండగా ఘనమైనబ్యాండు మేళము వాలంటీరులు స్వయంసేవికలు ప్రతినిధురాండ్రు చాలామంది నాయకులు వెంటరాగా ఈ ఊరేగింపు ఆంధ్రనగరమునుచుట్టి యుగంధరద్వారముగుండా కాకతీయ మండపమును ప్రవేశించెను.

ఈసంవత్సరము జిల్లాతాలూకామహిళాసంఘములనుండి అధికసంఖ్యాకులైన ప్రతినిధురాండ్రు పాల్గొన్నారు-కొలనుపాక పాఠశాల బాలికలు శ్రీమతిఅయ్యగారి కమలాదేవిగారి నాయకత్వముక్రింద స్వయంసేవికలుగా చాలాసమర్థతతో పనిచేశారు-ఖమ్మంమెట్టు హరిజనపాఠశాల బాలికలు గూడా గరల్‌గైడ్సుగా పాల్గొన్నారు-సభను లోడు స్పీకరులఏర్పాటుగూడా జరిగింది-హరిజనబాలికల దేశమాతృస్తవంతో సభ ప్రారంభింపబడ్డది-ఆహ్వానసంఘాధ్యక్షురాలు తమస్వాగతోపన్యాసమునుచదివినతరువాత మానుకోట, నల్లగొండ, కొలనుపాక, ఖమ్మంమెట్టు మహిళాసంఘాధ్యక్షురాండ్రయిన డి-సుజాతాదేవి, మున్షీ పద్మాబాయి, అయ్యగారి కమలాదేవి, అయితరాజు సుశీలమ్మగార్లు బలపరిచారు- శ్రీ రంగమ్మరెడ్డిగారు వివిధవిషయసంపుటీకరణమైన తమ అధ్యక్షోపన్యాసమునుచదివారు-తరువాతకార్యదర్శిని సీతాకుమారి స్వాగతసంఘపు కార్యనివేదికనుచదివారు-జిల్లామహిళాసంఘాధ్యక్షురాండ్రు తమమహిళాసంఘనివేదికలను చదివారు-శ్రీమతి సుజాతాదేవి గారు, శ్రీ సరోజినీదేవి, శ్రీమతి లేడీటాస్కరు గారు, రాణీ అంబాబాయిగారు శ్రీ రాజాబహద్దరు వెంకట్రామారెడ్డి, ఓ.బి.యి.-గార్లు పంపినసందేశములను చదివినతరువాత జాతీయ గేయముతో నాటిసభ ముగిసెను.

రెండవదినమున తిరిగిప్రార్థనతో కార్యక్రమము ప్రారంభింపబడెను-ఈ క్రింది తీర్మానములు ఆమోదింపబడెను.

యుద్ధము స్త్రీలకర్తవ్యము

ప్రస్తుతప్రపంచ యుద్ధమునకు మనదేశముగూడారంగస్థలమైనందుకు విచారించుచూ రాగలకష్టనష్టములను ధైర్యముతో ఎదుర్కొనుటకునూ ప్రతిగ్రామమునందును మహిళా శాంతిదళములను స్థాపించుకొని స్వరక్షణకు సిద్ధము గానుండుటకు ఈసభవారు స్త్రీలను హెచ్చరించుచున్నారు-

ఉపపాదన డి- సుజాతాదేవి.

ఆమోదన యం- సీతాకుమారి-

సానుభూతి

ఈ క్రింది తీర్మానము సభాప్రారంభమున అధ్యక్షపీఠమునుంచి వినిపింపబడెను-

"ఈనమహాసభలో పాల్గొనుటకైవచ్చి ఎండదెబ్బతగిలనమరణించిన శ్రీమతి చెదిరయకోదాడే విగారిమరణమునకు ఈమహాసభవారు సంతాపమును దెలుపుచున్నారు.

విద్య

"మనరాష్ట్రములో హీనదశయందున్న స్త్రీవిద్యసత్వరాభివృద్ధిని గాంచుటకొరకు ఈ క్రింది సూచనలు చేయుచున్నారు.

[అ] స్త్రీలకు వారి మాతృభాషలో ఉచిత నిర్బంధప్రాథమికవిద్య నేర్పవలెననియు.

(ఆ) జిల్లాలలో బాలికాపాఠశాలలను ఇంకను విరివిగా స్థాపించవలెననియు

భాషాపాఠశాల నియమములు స్త్రీలకు వర్తింపకుండా చేయవలెననియు ఈ స్త్రీలకు ఉర్దూనిర్బంధమును తొలగించి ఐచ్ఛికభాషగా నిర్ణయించవలెననియు ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నారు-

కొలనుపాక బాలికాపాఠశాల భవనమును శ్రీయుతులు గీసుకొండ...మ్యా దీవపల్లి మొకాని వెంకటరామారెడ్డి గారు ధనసహాయముచేసి భవనమునుఇచ్చినందులకు ఈమహిళాసభవారు తమకృతజ్ఞతను దెలుపుచు వారి ఇట్టి చర్యలను అభినందించుచున్నారు. అంత మహాసభ మహిళాసభవారు భవనపరిష్కార విషయమై చేసినకృషిని ఈ సభవారు ప్రశంసించుచున్నారు. భాషా ప్రభుత్వమువారు కోరముగ్గెకొని పాఠశాలభవనము తక్షణమే తిరిగిఇచ్చునట్లుచేయుటకు ఈ మహిళాసభవారు ప్రభుత్వముతో ప్రార్థించుచున్నారు." (యం. సీతాకుమారి అయ్యగారి కమలాదేవి)

ఈ తీర్మానముపై క్రిందివారలు వరుసగానుపన్యసించిరి-

ఉపాధ్యక్షులు;- అయ్యగారి కమలాదేవి (కొలనుపాక) టి. రమణమ్మ (వరంగల్లు) తెలంగాణ (నల్లగొండ) 4 కె. సుశీల (కొలనుపాక) 5 మాదిరాజు కమలమ్మదేవి (వరంగల్లు) 6 అయితరాజు సుశీలమ్మ గారు (ఖమ్మం)

४, "ఇన్నిదినములనుండియుఅనేక మహిళా సంఘములచేకోరబడిన బాల్యవివాహనిరోధశాసనమునుతిరిగిఆమోదించవలెనని శాసనసభవారిని కోరుచూ ప్రజలను ప్రౌఢావివాహములనే చేయవలెనని హెచ్చరించుచున్నారు.

ఉపన్యసించినవారలు వరుసగా:-

౧ వడ్డిరాజు సరోజని (వరంగల్లు) ౨ సరస్వతి (హైదరాబాదు) 3 మాడిరాజు లలితాబాయి (వరంగల్లు) 4 కొండపల్లి సుశీలమ్మ (బొమ్మకల్లు)

5 "మనవివాహపద్ధతిలోని లోపములను సవరించుకొనుటకు హేతుమైనకట్నాలవరకట్నములను బహుభార్యాత్వమును వృద్ధవివాహములను తీర్మానములను వెంటనే తొలగించవలెనని ప్రజలనుకోరుచున్నారు.

ఉపన్యసించినవారలు వరుసగా;-

౧ కనకరత్నమ్మ (వరంగల్లు) ౨ కొండపల్లి కమలమ్మ (బొమ్మకల్లు) 3 పర్చా సరస్వతీబాయి (వరంగల్లు)

౬ "పతిపరిత్యక్తలు తిరిగి వివాహమాడునట్లు "హిందూలా" ను సవరింపవలసినదిగా ప్రభుత్వము వారిని ఈసభవారుకోరుచున్నారు."

వరుసగా ఉపన్యసించినవారలు:-

౧ యం. సీతాకుమారి (హైదరాబాదు) ౨ డి. సుజాతాదేవి (మానుకోట) 3 వడ్డిరాజు సరోజినీదేవి (వరంగల్లు) 4 మున్షీ పద్మాబాయి [నల్లగొండ]

౭ "స్త్రీల నేటిదురవస్థలకు వారి ఆర్థిక లోపమే కారణమని ఎంచివారికి వారసత్వపుహక్కులను ప్రసాదింపవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుచున్నారు."

(అధ్యక్షపీఠమునుంచి)

౮ "వ్యక్తిగౌరవము నిలబెట్టుకొనుటకు స్త్రీలు గృహపరిశ్రమలచేతగాని వ్యాపారముచేతగాని ఉద్యోగముచేతగాని స్వయముగా ధనముసంపాదించుట అవసరమని స్త్రీలను హెచ్చరించుచున్నారు"

౧ (పర్చా సరస్వతీదేవి; కల్వకుండ సరస్వతి)

౯ "మనరాష్ట్రములో ప్రజల ఆరోగ్యాభివృద్ధికొరకు గ్రామములలో వైద్యశాలలు ప్రసూతిశాలలను విరివిగా స్థాపించవలెననియు శిక్షణపొందిన మంత్రసానులను ప్రతిగ్రామమునందును ఏర్పరచవలెననియూ ప్రభుత్వమువారిని కోరుచున్నారు-

(అధ్యక్షపీఠమునుండి)

౧౦ "స్త్రీలు తమ ఆరోగ్యమును పెంపొందించుకొని స్వీయరక్షణ నేర్చుకొనుటకు ప్రతిగ్రామమునందును స్త్రీవ్యాయామశాలలను స్థాపించవలెనని కోరుచున్నారు"

(డి సుజాతాదేవి రమణమ్మగారు, అయ్యదేవర స్వరాజ్యలక్ష్మి (వరంగల్లు)

౧౧ "దేశము బాగుపడవలెనన్న గ్రామములలోని ఆరోగ్య ఆర్థిక సౌభాగ్యములను పునరుద్ధరించుకొనుటకు ఈ క్రిందిసూచనలు చేయుచున్నారు:

(అ) నిర్మాణకార్యక్రమమును చేయుటకై గ్రామస్త్రీలు ముందుకురావలెననియు,

(ఆ) ఖద్దరు వస్త్రములను ఎక్కువగాప్రోత్సహించవలెననియు,

(ఇ) ప్రతిగ్రామము స్వయంపోషణ పొందవలెననియు,

(ఈ) గ్రామమహిళాసంఘములను పఠనాలయములను స్థాపించవలెననియు. ఈసభవారు ప్రజలను కోరుచున్నారు."

(౧-కల్వకుంట సరస్వతీదేవి-హైదరాబాదు. ౨-అయ్యగారి కమలాదేవి-కొలనుపాక. 3-మున్షీ పద్మ-ఖమ్మంమెట్టు. 4 సీతాకుమారి హైదరాబాదు.

౧౨- "మనరాష్ట్రములో విపరీతముగా పెరిగి పోయినమద్యపానమును శాసనముచేత వెంటనే మాన్పించి ప్రజల ఆరోగ్య ఆర్థిక సౌభాగ్యములను కాపాడవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుచున్నారు."

౧-కొండపల్లి సీతాకుమారి-ఖమ్మం, ౨-మున్షీ పద్మాబాయి- నల్లగొండ 3-సరస్వతీదేవి.

౧3- "దేశాభ్యుదయమునకు ఆటంకమైన అస్పృశ్యతా నివారణకు స్త్రీలెక్కువపాటుబడవలెనని కోరుచున్నారు.

౧-అయితరాజు సుశీలమ్మగారు-ఖమ్మంమెట్టు. ౨- సుబ్బాయమ్మ- ఖమ్మం

౧४ "మన దేశములోని దేవాలయములలోను పూజా అదిసాధనల పద్ధతి మంచిదిగాదని భావించుచు వారికి వివాహము చేయవలెనని హెచ్చరించుచున్నారు-

౧- మున్షీ-పద్మాబాయి, ౨-పర్చా సరస్వతీ బాయి.

౧5-"అనేకవిధములైన అనర్థములకు హేతువైన వరకట్నపద్ధతిని ఈ సభవారు నిరసించుచున్నారు."

టి-రమణమ్మ గారు, పి-సరస్వతిబాయి-అనంతరామమ్మ గారు-

౧౬"రాబోవుసంవత్సరమునుండి మహిళాసభను ఆంధ్రమహాసభనుండి వేరుచేసి ప్రత్యేకముగా జరుపుకొనినబాగుండునని ఈసభవారు అభిప్రాయపడుచున్నారు-

౧-డి-సుజాతాదేవి-కొలనుపాక, ౨-అయ్యగారి కమలాదేవి-కొలనుపాక 3- అయితరాజు సుశీలమ్మ గారు-ఖమ్మం, 4-పర్చా సరస్వతీబాయి- వరంగల్లు, 5-మున్షీ పద్మాబాయి- నల్లగొండ- 6-సుల్తానపల్లి సీతాకుమారి- హైదరాబాదు

౧౭-రాబోవు సంవత్సరమునుండి అమలులోనికి వచ్చునట్లు మహిళా మహాసభా నియమములను ఆమోదించుచున్నాము-

సీతాకుమారి, కె-సరస్వతి.

ఈ తీర్మానములన్నియు ఏకగ్రీవముగా ఆమోదింపబడినవి. వారి ... జనులు ... వారికి ... "... జాతీయ గేయ" మును పాడి సభముగించిరి.

ఆర్య ప్రచారకుని కత్తితో కొట్టుట

(స్వ-వి) నాగర్ కర్నూలు తేది-౨౩

గత శుక్రవారము నాటి రాత్రి ౧౦-గంటలకు ఆర్య సమాజమందిరములో మహబూబునగరుజిల్లా ఆర్యసమాజ ప్రచారకుడగు శ్రీ సాంబమూర్తి సిద్ధాంతరత్న గారును వ్యాఖ్యానము సలుపుచుండగ అరబ్ పాలెం అనుచరులు కొందరు అరబ్బులు మందిరములో దూరి కత్తితో ఆర్యప్రచారకుని కొట్టినప్పుడు అందరు పరుగిడిరి- ఒక బాలస్వామినుప్పై అర్యప్రచారమాత్రముండెను. అతడు కుడిచేతి వారింపబోగ అతని అరిచేయిచీరిపోయెను- పండితుల వారికి కుడిచేతిపై నాలుగు గాయములు ఎడమచేతిపై ఒక గాయము తగిలెను- అస్పత్రిలోనే గాయములను కట్టించి మందు పెట్టించుచున్నారు. పండితుడు స్వంతముగా వెళ్లి గాయములను అమీనుకు చూపించగా పంచనామా చేసినట్లు తెలియుచున్నది-

ఇంతవరకు దుండగులు పట్టలేదు- దీనిని పోస్టుమార్టముకొరకు జిల్లాకు తెచ్చినారు-

శ్రీ సరుసయ్యగారు ఆర్యప్రచారార్థము వచ్చినారు-

ఆర్యసమాజముపై నిరాధారమైన అపనింద

అన్యాయముగా ఆర్యసమాజముపై ఛీ పక్క-ను అపహరించినవారు సమాజమువారేయనియు గాంజాయి యెంకన్నను కొట్టించినవారు సమాజమువారేననియు సమాజము- రంగరు దానికేసంబంధమునిలేనిపోని అపోహ-కల్పించి నిందారోపణచేస్తూ వ్యతిరేక ప్రచారము చేయుచున్నారు-నిజమైనవార్త తెలియగోరువారు ప్రత్యేకముగా నాతో కలిసి విశదముగా తెలుసుకొనవచ్చును-నిజమైన సంగతిని తెల్పుటకు నేను సర్వవిధముల సిద్ధంగా వున్నాను-వ్యతిరేక ప్రచారము చేస్తూ సమాజముపై అపనింద మోపదలచిన వదంతికి సత్యము సర్వము-గా లేటపనును- అభిందకు సమాజమెన్నటికిని బాధ్యత కాజాలదు-

ఇట్లు,

పి రాజమల్లయ్య ఆర్య
మంత్రి, ఆర్యసమాజము,
నారాయణపేట

శ్రీ ఆంధ్రగ్రంథాలయము చేర్యాల

విక్రమ మార్గశిర శు॥ ౧ మొదలుకొని చిత్రభాను జ్యేష్ఠ శు॥ ౮ వరకు కార్యనివేదిక ఈ గ్రంథాలయము చేర్యాలలో నూతనముగా విక్రమ సంవత్సర మార్గశిర శు॥ ౧ శుభదినమున స్థాపింపబడినది-నివేదిక సం॥ములో ఈ క్రిందికార్యనిర్వాహకవర్గము వ్యవహరించెను.

అధ్యక్షులు బి మల్లారెడ్డి గారు [చేర్యాల]

ఉపాధ్యక్షులు బొడ్డు ఎంబయ్య మాలెం గారు,

కార్యదర్శి బి-హన్మారెడ్డి గారు-

వీరిలో కార్యదర్శి అయిన బి హన్మారెడ్డి గారు తమ కార్యదర్శిత్వపదవికి కొన్ని అనివార్య కారణములవలన కృషలక్ష్యయుజ ఒ॥ ౫న తాజీనామ యొసగి జె.మురళీధర రావుగారికి తమ పదవీనిర్వహణము కొరకై యిచ్చిరి-నూతనముగా స్థాపింపబడిన కారణమున ఎక్కువసంఖ్యలో సభ్యులు చేరలేదు-

కొందరు చందాదారులు ఇంతవరకు తమ చందాధనమును దయచేయకపోవుట మిక్కిలి శోచనీయము- నిలయపురవాసమునుండి పత్రికలు తెప్పించబడుచున్నవి- మరియు నిలయపు ఆదాయమునుండియే రు-౨౫-౦-౦ విలువగల ౫౫ పుస్తకములు కొనబడినవి- [౭-౨౭] పుస్తకములు దానము చేయబడినవి- మొత్తము గ్రంథాలయ గ్రంథముల సంఖ్య (౭౭౧) అగును-

నివేదిక కాలమున గ్రంథములు చదివినవారి సంఖ్య ౧౫౦ చదువబడిన గ్రంథముల సంఖ్య ౨౦౦ నిలయమునకు ప్రతిదినము వచ్చేయువారి సంఖ్య ౧౦ కన్న ఎక్కువ లేదు- చాలా విచారకరము- నివేదిక కాలమున వచ్చిన మొత్తము ౧౧-౨-౬-౮ నివేదిక కాలమున వ్యయపరచిన మొత్తము-

౯౦-౯-౧౦

హైద్రాబాదు అనాథవిద్యార్థి గృహమువారిట్లు తెలుపుచున్నారు-అనాథవిద్యార్థి గృహమందు చేరదలచు విద్యార్థులు కార్యదర్శి- ౧౦ టివేంబరు ౨౫ ఇజాం ౧ గు హైద్రాబాదు అనవిలాసానికి దరఖాస్తులు పంపుకోవలెను -వివరాలకు కార్యదర్శివద్ద తెలుసుకొనుడు-

రాజగోపాలాచారిగారి ప్రచారము

కాంగ్రెసు కమిటీలు, కాంగ్రెసు అధికారులు తోడ్పడరాదనుట

అఖిలభారత కాంగ్రెసుపరిషత్తుయొక్క ప్రధానకార్యదర్శియగు ఆచార్యకృపలానిగారు ఆ ౦ ధ్ర త మి ళ కేరళరాష్ట్ర కాంగ్రెసు కార్యాలయములకు ఒక ఆజ్ఞను పంపించినారు-అందు ఆరాష్ట్రమ దలి కాంగ్రెసు కమిటీలును కాంగ్రెసు అధికార స్థానములలో నుండువారలును, కార్యనిర్వాహక సమితులలో సభ్యులుగనుండువారలును ఇప్పుడు శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు పాకిస్థాను అనుకూలముగా చేయుచున్న ప్రచారమునకు సభలు చేర్పరచి ఖుష్బులిన్ధరి-చితోడ్పడుటకు తగదనియు, అది కాంగ్రెసుయొక్క ఇప్పటి విధానమునకు విరుద్ధమనియు తెలియజేసినారు-రాజగోపాలాచారిగారితో కే ఆలేఖ అభిప్రాయములను ప్రచారము చేయవచ్చు వారికి కూడ తోడ్పడరాదనివారు ఎవరైనవ్యక్తులు అట్లు తోడ్పడదలచిన వారలిప్పుడు కాంగ్రెసులో ఏ వేని అధికారస్థానములలో ఉన్నటయితే ఆస్థానములను రాజగోపాలాచారిగారివలె వేనదలుకొనవలెను-ఇందుకు విరుద్ధముగ వర్తించుకొనుట కాంగ్రెసుయొక్క, ఆకాంగ్రెసు పదేశమునకు నేవ చేయుదలచియున్నదో ఆదేశమునకు దనుఅపకారమే యగును. మరియు ఇది కాంగ్రెసుయొక్క అవిధేయతయగును-ప్రజాస్వామికవ్యవస్థయందు ప్రతిపార్టీ వారును తమతమ అభిప్రాయములను ప్రచారము చేసికొనుటకుహక్కున్నది, కాని బాధ్యతగల ప్రజాప్రతినిధులసంఘము ఆలోచించి సంఖ్యాకులు ఒక తీర్మానమును చేసిన తర్వాత దానిని అమలుచేయు విధిగల వారలు దానికి వ్యతిరేకముగా చేయు ప్రచారానికి తోడ్పడుట ప్రజాస్వామికవ్యవస్థకాజాలదు- కాబట్టి అఖిల భారత కాంగ్రెసు పరిషత్తులో అధిక సంఖ్యాకుల ఓట్లచేత మోదము పొందినటి తీర్మానమునకు విరుద్ధముగ కాంగ్రెసు సంఘములు స్థానిక కాంగ్రెసు కార్యస్థానాలలోనుండువారు తోడ్పడుట తగదని కృపలానిగారు వివరించినారు-

కాంగ్రెసు విధానము మారవచ్చును

ఇప్పుడు కాంగ్రెసు నాయకులలో సామాన్యముగా కనపడుచున్న అభిప్రాయములు చూడగా క్రిప్సుగారి రాయబారము విఫలమైనతర్వాత ఇంతవరకు కాంగ్రెసు అవలంబించుచున్న విధానము సులభముగా పెట్టి, క్రొత్త విధానము అవలంబించవలెననుకోవలసి వచ్చినదని వారలు తలచుచున్నట్లున్నది గాంధిమహాత్మునితో నెహ్రూ గారు ఇటీవల కలిసి మాట్లాడియుండవచ్చునని హిందూ పత్రికయొక్క విలేఖరి తెలుపుచున్నాడు. అతని కాంగ్రెసు త్వరలో గాంధిమహాత్ముని నాయకత్వమున అపేక్షించవచ్చును భా ర త దే శ స్వాతంత్ర్యమును సాధించుటకై ఇతరదేశములు ఏ ప్రయత్నము చేసినను ఈ నాయకులు సంతోషించవచ్చును-కాని స్వాతంత్ర్య సాధనలో అట్టి పద్ధతి వినమ్మకొనియుండిక ఆత్మబలము చేత నే ప్రయోజనమును సాధించుకొనవలెనని వారలు తలచున్నారు- మరియు ప్రస్తుతపరిస్థితిలో భారతీయ నాయకులు విదేశరాజ్యములసహాయమువల్ల స్వాతంత్ర్యమును భారతదేశానికి సాధించవచ్చునని నమ్మకొని విదేశాలకుపోయినారని అభిప్రాయపడుచున్నారు

వత్తుపత్రికకు సెలవు

మ-ఖ-శ-నిజాంగారు ఆరీరునాటి నుండే దక్కనులో ఫార్సిభాషలో ఈ క్రింది విధముగా వ్రాసినారు-

"ఈ మల్లానుషా అరా అనబడుసందర్భములో వత్తుపత్రికను మరల ప్రకటింపకేలవు. కేవలం కేవలం మీద- అటువంటి కాంతి ధ్రత్నపై పత్రికను వదుపుట అనువర్తమై వత్తుపత్రికకు గతము ర్వాదునుండి వెలువడ్యబడుతోంది, ఒప్పుదల ప్రకారము నగుచుకొన్నను ఇత్తేహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుని బాధ్యునిగా విచారించుము. అతడు సృష్టిపడునట్టు కుంటే పత్రికను అప దా నిగ్రహించునా జప్తిచేయుదు మ -అటుకాక బుద్ధిమంతుడుగా ఉంటే ఏమిన్ని అ-స్తురా కేరము- మనిషి కొన్ని మారులు తప్పు చేస్తాడు-ఈపత్రిక ఇతరపత్రికల వలె మా దృష్టికి వచ్చుచుండును ఇతరపత్రికలు కిచ్చినట్లుగా దీనికి ప్రభుత్వ సహాయం దొరుకును ప్రభుత్వానికి అవసరమగు అజ్ఞలిచ్చుటకు తెలిపినాము ఈవిన పత్రిక శుక్రవారం తప్ప తక్కినదినాలలో ప్రకటింపబడును"

[ఇదిలో శ్రీవారు వత్తుపత్రికపై ఒక ఫార్సిపద్యమును స్వనామాంకితముతో రచించియున్నారు]

హారులు మార్పులను చంపుట

—+—

సింధురాష్ట్రములో కొందరు హారు తెగవారు ఖోటియార్ గ్రామముపై దాడివెడలి కొందరు మార్వాలులను చంపి డబ్బులతో వెడలిపోయినారు మరియు వారలు మరికొన్ని గ్రామాలను కూడ దోచుకొనిరి వారలు క్రొత్తగా వార్తలువచ్చినవి- అలియుమార్కెటు పేరుగల ఒక సేఠ్ ను, హారు తెగవారు ఖైదీ చేసి వారి గుమాస్తాను పట్టుకొని వారి ముఠాలోనికి వారిచే పట్టుకొనబడినారు

మొగలుపాలిక సైనికులు కొందరు కూడా ముట్టిడి పారిపోవుటకు కారణమైనవారలను అరెస్టు చేసినారు. హారు విచారణ హైదరాబాదు (సింధు) జిల్లా కోర్టులో ప్రారంభించుచు ఈ విచారణ జరిపించుటకై ప్రత్యేకముగ "సి ధు హారు అణచివేత చట్టము" ప్రకారము ఒక న్యాయాధికారి తీర్మానించుకొనెను

ఇండియా ప్రభుత్వము హారు తెగవారిని అణచుటకై ఫ్రైస్ రయన్స్ గురించి సింధు రాష్ట్రప్రభుత్వమునకు సహాయపడును తెలిపినారు

లాక్ తెగవారల తీర్మానించిన రూల్సు చట్టము ప్రకారము శత్రువులను ఇంగ్లీషు దేశములు వేరుచేయుచున్నారు దుష్కృత్యములను చేయుచు వారిని అణచి ప్రభుత్వమును పొందుదురు

గోలకొండపత్రిక

చిత్రభాను సం॥ర అధిక జ్యేష్ఠ బ॥ ౬ గురువారము

ధాన్యము పంటలు

యుద్ధము వచ్చినతర్వాత అంతా తలక్రిందైనది. వ్యాపారాలు స్తంభించిపోయినవి. తిండికిలోపం కలిగింది. గతయుద్ధములో జర్మనీ దేశము తిండికిలేనందుననే ఓడిపోయిన సంగతిని మనము మరచిపోగూడదు. ఈ తడవ కూడా అటుకాకూడదాఅంటే ఒక మారు దెబ్బతిన్నవారు అట్టిలోపము మళ్ళీజరుగకుండా కట్టుదిట్టాలుతిప్పకుండా చేసుకొనియుంటారు. పైగాజర్మనువారు చాలా దేశాలు గెలిచినారు. ఆ దేశాలు కూడి తేవని మండి తేవని కామమాత్రము ఆ దేశాలనుండిపంటలుధాన్యం అంతా ఎత్తుకొనిపోతారు. వారిగతి ఏమైనా కాని గాని మనప్రభువులగు ఇంగ్లీషువారి దేశములోకూడా తిండివంటలు కావలెనని ఒక్కే ప్రచారము చేయుచున్నారు, పురుషులంతా యుద్ధాభ్యాసములో తగుల్కొంటే స్త్రీలుదున్నుటకు, విత్తుటకు, సేద్యముచేయుటకు దిగినారు. వేలఎకరాలభూమి ఇదివరలోబీడుఉంటే అట్టి భూమినిం వెదకివెదకి సేద్యములోనికితీసుకొనివచ్చినారు.

ఇక మనసంగతి. మనదేశములో పంటలకు అనుకూలముగా ఉండునంత భూమి ప్రపంచమందు మరెచ్చటనుకాన ప్రపంచములో పండించే పంటలలో పండించుతారు. మనదేశము వ్యవసాయ ప్రధానమని ప్రతీతి. కాని మనంతదరిద్రులు బహుశా ప్రపంచములో మరెచ్చటనులేరు. మన రైతులు బీదవారు. విద్యరాదు. ఉపాయాలు తెలియవు. గొడ్డుకష్టముచేస్తారు. ఇతరదేశాలలో మిషనులుపనిచేస్తే మన దేశంలో పసులుపనిచేస్తవి. ఇతరవిదేశాలలో పసులుచేసేపనిని మనదేశములో మనుష్యులుచేస్తారు. మూటలుమోసేది మనుష్యులే. మనదేశములో ఏతము మోటకొట్టేది మనుషులే. మనదేశములో బరువు బండ్లులాగేది, రిక్షాలు (నరవాహనాలు) లాగేది మనుషులే. ఈవిధంగాగొడ్డుకష్టము చేస్తాముకాని ఫలితం సున్న. రైతుకల్లుతాగుతాడు. దుబారా ఖర్చులుచేస్తాడు అని యొకనింద మన నెత్తినపెట్టినారు. మనకల్లు ఒకనెలఖర్చు ఒకబ్రాందీసీసా క్రిందికికూడాసరిపోదు. మనపెండ్లిండ్లలోని ఖర్చులు ఒకటీపార్టీకి సరిపోవు. అయినా నిందమాత్రముచేసే దానికి అందరు సిద్ధము. మనజీవితములో దినము పెండ్లిఉంటుందా. దినముతద్దిన మైనఉంటుందా! ఎన్నేండ్లకో ఒకనాడు పెండ్లినాడో తద్దినమునాడో కాస్తఖర్చు పెట్టితే అడొకతిప్పా!

మనదేశము వ్యవసాయప్రధానదేశమైనా మనదేశానికి ప్రపంచముయొక్క యితరఖండాలనుండి తిండిపదార్థాలు దిగుమతి అగుచునేయున్నవి. బియ్యం జపాను బర్మానుండి వచ్చేది. అల్లము చీనానుండివచ్చెడిది. ఆపిల్ పండ్లు ఆస్ట్రేలియానుండి ద్రాక్షపండ్లు ఇటలీనుండి డబ్బాపండ్లు మురబ్బాలు నానా దేశాలనుండివచ్చేవి. మనము గోపూజలు మనమే పాలనుఎగుమతిచేయ వలసియుండెను. కానిమనదేశానికే పాలపొడిడబ్బాలు స్విస్సుదేశమునుండి మరి యితరదేశాలనుండి వచ్చెడివి. మనదేశం ఆవులు బర్రెలు ఎంతపాలిచ్చునో అంత ఆరంతల పదంతలపాలు స్విస్సుదేశపు పశువులిచ్చుచున్నవి. మనదేశములో ఒకఎకరములో ఎంతపంటపండునో అంత రెండంతలు నాలుగంతలు తుదకు పదంతలు యితరదేశాలలో పండును. మనదేశములోని పశువులన్నీ ఎన్ని పాలిచ్చునో అందులో పదవభాగమే పాలిచ్చుపశువులున్న దేశాలలో మనకంటె ఎక్కువపాలనుపితుకుచున్నారు. మనదేశము పట్నాలలో మంచినెయ్యిని ఎవరైనా చూచినారా? గండభేరుండాన్ని చూచినామనుచూచేది ఎంతనిజమో కల్తీలేనినెయ్యినిచూచేది అంతనిజము. మననగరాలలో పాలధర యెంతకలదో అంతకంటె అగ్గువధరకు లండను నగరములో పాలుదొరకునంటే ఎంతఆశ్చర్యపడవలెనో గమనించుడు. మనపల్లెలలో చాలావరకు ఇండ్లలోపెరటిదొడ్లుండును. వాటిలో మనము కూరగాయలను పండించుచున్నామా? టమాటోలును మనదేశములో మనకు ఎక్కువై వెగటై అవిముదిరినప్పుడు వాటిని పెంటలలోకూడా పారవేయక వీధులలో పారవేయుదుము. పాశ్చాత్యదేశాలలో టమాటాలు దొరకేది దుర్లభము టమాటో కూరగాయలలో చక్రవర్తి. దాన్ని మనలో ఎందరు ఆదరించుచున్నాము. మనదొడ్లలో మిరపతోటలలో పొగాకుతోటలలో వీటిని పుష్కలంగా పండించుకోవచ్చునుకదా! మనపెరళ్ళలో కూరగాయలు ఇంటిలో వంటయింటిస్నానపుగదులనీటితోనే పండించుకోవచ్చునుకదా. మనమట్లుచేయము. మనదొడ్లు మురికిపెంటలుగా పెరుగును. మనము. రికినీరు వీధులలో దుర్వాసన కలిగించి మడుగులై నిలచిపోయి దోమలవృద్ధిని కలిగించి తుదకు మరలమనకే చలిజ్వరాలుతగులునట్లుగా చేసుకొందుము.

ఇక మనపంటలు. రైతులకుఏభూమిలో ఏపంటలు వేయవలెనో తెలియదు. వారివద్ద విత్తనాలేఉండవు. విత్తనాలపట్టైనమారు పనికిరానిగింజలో పుచ్చినగింజలో సాహుకార్లనుండి నాగులుఅనుపేర రైతులుతీసుకొని వెళ్లుదురు రైతులుసేద్యముకూడా బాగాచేయరు. ఎరువులు బాగాపెట్టరు. ఖుష్కీభూములకు తెలంగానాలో విలువలేదు. ఈకారణాలచేత వారికివృద్ధికానరాదు.

ఇటీవల ప్రభుత్వమువారు ప్రకటించిన విషయములనుబట్టి మనరాష్ట్రములో ౧౧ లక్షలఎకరాలలో వరిపండింతురనియు అందు మూడున్నర లక్షల టన్నుల వరిపండుననియు తెలిసినది, (ఒక టన్ను ౧౧౨౦ సేర్లతూకముది) ఈపంట మనరాష్ట్రానికి చాలదు, అందుచేత ఏటేట ౫౦ వేలటన్నుల బియ్యమునుమన ము ఇతరప్రాంతాలనుండి తెప్పించుకొనుచున్నాము. బర్మాబియ్యము అనేప్రసిద్ధి మనదేశములో ఉండెను, ఇప్పుడు బర్మానుజపానువారు జయించుకొన్నారు, కావున అక్కడినుండి మనకు బియ్యము రాదు. జపానువారు మననుండి చిన్నరకముపత్తిని కొనుచుండిరి. మరాట్వాడాలోని కొన్నిజిల్లాలలో అనగా ఉస్మానాబాదు, ఔరంగాబాదు, బీడ్ పర్భని జిల్లాలలోమాత్రమే ౧౫ లక్షలఎకరాలలో ప్రత్తినిపండించుచుండిరి. ఇప్పుడు ప్రత్తినికొనేవాడు మనశత్రువైనాడు. కావున దానిధరపడిపోయింది. ఇదేవిధముగా వేరుసెనగ మణుము మూడురూపాయలకుపైగా అమ్మెను. ఇప్పుడు పదిఅణాలకు అడిగేవాడులేడు. మనవేరుశెనగ యూరోపుదేశానికి ఎగుమతి అగుచుండెను. అదిప్పుడు యుద్ధంమూలాన ఆగిపోయింది. కావున ధరలులేని పంటలను రైతులుపండించుకొనుటలో నష్టపడుతారు. ఈసంగతులు తెలియక రైతులు ప్రతిసంవత్సరం ముందుకైనా ధరపెరుగవచ్చునను ఆశతో ప్రత్తి వేరుసెనగ వంటి పంటలుపండింతురు. కాని ఎప్పుడును నష్టపడుచుందురు. ఈసంవత్సరం తిండిధాన్యాలకు అనగా బియ్యము, జొన్నలు, గోధుమలు, సజ్జలు, సెనగలు, కందులు మున్నగుధాన్యాలకంతా ధరలు పూర్వముకంటె రెండంతలవరకు పెరిగిపోయినవి. దీనిని రైతులుబాగాగమనించవలెను. గమనించిప్రతిసేపూర్తిగా వేయవలెను. యుద్ధసైన్యాలకును ఇవేఅవసరం. ఇంతేకాక రైతులనూ లాభపడుతారు. తమకును మంచితిండిలభించును. తమపశువులకు పుష్కలంగా మేతదొరకును. మేత పైరులువేయనందున యీ రెండేండ్లనుండి రైతులుపడినఅవస్థ లందరికిన్నీ తెలియును. వారిభూములుకూడా చెడిపోవు, వేరుసెనగవలన భూమిసత్తువ చాలాతగ్గును. రైతులకు ప్రభుత్వము వారుకూడా మంచిసౌకర్యాలు కలిగించుచున్నారు. గతసంచికలో ప్రభుత్వప్రకటనను ప్రకటించినాము. మనప్రభుత్వము వారు ౧౧ లక్షలవరకు తకావీలనిచ్చియున్నారు విత్తనములు, ఎరువులునిస్తే చేయనున్నారు. మరల తకావీలను వాపసుతీసుకొనునప్పుడు కొంతవరకు వడ్డీలేకుండాతీసుకొనుచున్నారు. ప్రత్తివేసినభూములలో తిండిధాన్యములువేసిన వాటికి పన్ను తగ్గించుచున్నారు. సేద్యములేక ఉండినభూములను చాలాసౌకర్యాలతో పన్నులమాఫీలతో ఇచ్చుచున్నారు. రైతులు తమతమతాలూకాతహసీళ్ళలో విచారించుకొని ఈసౌకర్యాలవల్లలాభం పొందగలరు. తాలూకా అధికారులు న్నూ గ్రామాలకు ఏసౌకర్యాలచేయుచున్నారో అవి తెలిసేఅట్లుగా కరపత్రాలను విరివిగా పంపించి రైతులకు తెలియజేయవలయును. ఉర్దూలోను వివిధములోకభాషలలోను ఈవిధముగా వేయుచున్నారని విని చాలాసంతోషించినాము. వ్యవసాయశాఖవారును ఈవిషయంలో మంచి శ్రద్ధ వహించుచున్నారని విన్నాము.

ఈ విషయాలన్నింటిని మేము సంపూర్ణముగా ప్రశంసించి ప్రభుత్వమువారిని అభినందించుచున్నాము.

యుద్ధవార్తలు

రెండవపేజీ చూడుడు

తర్వాత తెలిసిన యుద్ధవార్తలు

చైనాలోచేకియాన్గ రాష్ట్రముందు ప్రధాననగరమగు క్వ్యాసండి చైనీయసేనలు తేచిపోవుటకు కారణము జపానీయులు తుదకువిషవాయువులవాడలు గక్కెటాంబులను ప్రయోగించుటయేనని ఇపుడుచైనీయులనుచున్నారు. జపానువారలు క్వ్యాకుఅన్ రైల్వేపడమటునుండు యున్నటునుండిపశ్చిమముగాపోవుచున్నారు జపానీయసేనలుకొంత కదేనయు హానాన్గడీవిలో మూడుయుద్ధనౌకలనుండిదిగినవి ఇపుడుపోరాటమందీవిపైజరుగుచున్నది చైనీయసేనలు ఆన్హ్వేరాష్ట్రములోను,హూపేరాష్ట్రములోను జపానీయులపైవాడులను ప్రారంభించినారు. ... దిగట్టునందు ... నగరములను పట్టుకొనుట కై ప్రయత్నించుచున్నవి. ఆన్హ్వేరాష్ట్రములో మధ్యభాగమందు ... పట్టుకొనుటకు యత్నించుచున్నారు. ... సదుపురమును పట్టుకొనుటకై కూడ జపానీయసేనలుపోరాడుచున్నవి. హూపేరాష్ట్రములో కియాన్గకిన్గకు వాయవ్యదిశనున్న జపానీయులపై చైనీయులుదెబ్బలుతీయుచున్నారు. ... సమీపమున ... ఇక్కడ జపానీయసేనలు పూర్తిగానక్కు చేరినవి.

ఆస్ట్రేలియాప్రాంతంలో సిద్ని పైజపానీయుల జలాంతర్గాములు దెబ్బలనుతీయుటకువచ్చినవి, కానవాటిలోమూడు వినాశనమైనవి.

రష్యాయుద్ధంలో ఇజ్యుంబార్వెన్కోవో ప్రాంతమందు జర్మనుదళములలో ఒక్కటి ... దాళియనుమాత్రముపదివిడాటించగలిగిరిగాని ఆబెటాలియను అవరిదాటుగాగనే దానినిరష్యను సేనలుధ్వంసముచేసినవి- రష్యనులు ఒకగ్రామము ను వశపరచుకొనినారు- మాస్కోరంగంలో రష్యనులు కాలిబలముపైపుర జననివాసయుతమైన చానముఖ్యస్థానమునుపట్టుకొని జర్మనులను వెనుకకుతరిమినారట

లిబియాలో అక్రోమాకుఎల్ఆడెంకుమధ్యనుండే పదేశమున జర్మనుసేనలుచేరినవి- వాటికి బలముగాక్రొత్త సేనలురావలసియున్నవి- వాటినిచేనీయకుండ-అడ్డగించుటకై బ్రిటిషువారుప్రయత్నించుచున్నారు-ఇది బ్రిటిషువారికిముఖ్యము-ఏ ... మధ్యమందు బ్రిటిషుసేనలకుచిక్కిపోవు ... సైన్యం ... ఉభయపక్షముల సేనలును తీవ్రముగాపోరాడుచున్నవి- జర్మనులప్రదేశాలపై బ్రిటిషువిమానాలుదాడులుచేసినవి- మాల్టాపై జర్మనువిమానాలదాడులు కూడ జరిగినవి.

మే౩౦వతేదిరాత్రి బ్రిటిషువారి విమానాలు ౧౦౦౦కిపైగాజర్మనీపైకిపోయి అనేక ముఖ్యప్రదేశాలపై బాంబులనువేసినవి-దీనివల్ల అనేకులకు చాలనష్టముకలిగినట్లు జర్మనులేఒప్పుకొనినారు- ఈయుద్ధప్రారంభమునుండి ఇంతగొప్పదాడిఎన్నడునుజర్మనీపైజరిగియుండలేదు-

మే౩౧వతేదిరాత్రి బర్మాలోక్యాబుమీదికిబ్రిటిషువిమానాలుపోయిబాంబులనువేసినవి-

అమెరికాతూర్పుసముద్రములో అమెరికావారి వాణిజ్యఓడలు టార్పెడోదెబ్బలకుగురియైనవి.

ఆస్ట్రేలియాప్రభుత్వమునందునౌకాశాఖకుం మంత్రియగు మకీన్గారు మే౩౧వతేదిన ఇట్లుచెప్పినారు."జర్మనుఉక్కుబలోచీలి ఏర్పడి ౧౯౪౨ లోపటికీతరులు మరపనుకూలముగా మారగలవు."

అమెరికాలోటాంకులనిర్మాణమునందు సహాయమిచ్చుటకై రష్యానుండి ప్రతినిధులు పోయినారు-

ఇటలీరాజ్యపువిదేశాంగమంత్రియగు కౌంటుసియానోగారు మే౩౦వతేదిన ఇట్లుచెప్పినారు- "ఫిన్లాండు,పోలెండు,బాల్టిక్ రాజ్యాలలో రష్యనుల దుష్కృత్యాలు జర్మనీకిపైకిదాడి ... ప్రపంచానికి ... రష్యాయుద్ధము ప్రారంభమగుటకు ఒకసంవత్సరమునుండే ౧౯౪౦ లోనే రష్యాపైయుద్ధము చేయుటకు జర్మనీఇటలీలు కలిసి నిర్ధారణచేసినవి- ఇటాలియాలికవదిలవలసిన మార్గమునుఇంకను ఆలోచించ ... సమయమునకు కనుకొనుచున్నది-

మెక్సికో, యుద్ధపరిస్థితిలో పడుట

మెక్సికో రాజ్యప్రజాసనసభయొక్క రెండు భాగములునుకలిసి మే ౨౮వ తారీకున సమావేశమైనవి- అసంయుక్తసమావేశములో ఆరాజ్యాధ్యక్షుడగు కామాకోగారు ఆరాజ్యము జర్మనీ, ఇటలీ, జపానురాజ్యాలవారితో యుద్ధంచేస్తుం దేస్థితిలో విధిలేకఉండవలసివచ్చినదని ప్రకటనచేయుటకు అధికారమును కోరినవానికి తేది. తర్వాత ౩౦వతారీకున "ఛేంబర్ ఆఫ్ డిప్యూటీ"అనుభాగమున్న సెనేటు అనుభాగమున్ను అధ్యక్షునికోరికకు ఆమోదమునిచ్చినవి.

ఫ్రెంచిప్రభుత్వముపై ఇటలీఒత్తిడి

ఇటలీనియంతయగు ముసోలినిగారు విషీప్రభుత్వమును ఫ్రాన్సులోనుండి తమకుకార్సికా నైస్, ట్యూనిసులనిమ్మని ఒత్తిడిచేయుచున్నారు ఫ్రాన్సు, ఇటలీలమధ్యసరిహద్దునందు ౩ లక్షలసేనలనుంచి అడించుచున్నాడు.

జర్మనుఅధికారముపై తిరుగుబాటు

జర్మనులు యూరపుఖండములో జయించిఆక్రమించియున్నప్రదేశాలలో ఫ్రాన్సు, హాలెండు, చెకోస్లోవేకియా వార్సాలలోనిరంతరము జర్మనీఅధికారముపైతిరుగుబాటులు జరుగుచున్నట్లును, వాటికిరహస్యాగా జర్మనులు అనేకులప్రాణాలను తీయుచున్నట్లును వార్తలుఎల్లప్పుడును వచ్చుచునేయున్నవి-ఈవార్తలలో ఒకగొప్పవార్త జర్మనులాక్రమించిన పదేశాలకు జర్మనువారప్పపోలీసు అధికారియగు హైడ్రిక్ గారి హత్య- హైడ్రిక్ గారు కారులో పేగునుండి బ్రిగకు పోవునపుడు ప్రేగు పొలిమేరలో ౨౭వతారీకున ఇరువురు రెఫిళ్ళతో వారికారుపైకాల్పులు చేసిరి- హైడ్రిక్ గారు ఆసుపత్రిలోనున్నారు- చికిత్సపొందుచున్నారు- ఇపుడుబొహిమియా మొరావియాలలో సభలు సమావేశములు, ఊరేగింపులుఅన్నియునిషేధించబడినవి ఈహంతకులనుఇండ్లలోదాచుకొనువారలకును,ఈహత్యాప్రయత్నములో భాగస్వాములుగానుండువారలకేగాక వారలకుటుంబములలోనివారలకందరికిని మరణదండనలు విధించబడునట్లు ఆజ్ఞలుచేయబడినవి- ఇంకనుపావిధాలకదినము సైనిఆజ్ఞలుచేయబడినవి- ఉదాహరణార్థము ఇంకొకటి ౧౫ఏండ్లకుపైబడిన వారలందరు సపోలీసులవద్దరిజిస్టరుచేయించుకొనని వారలను యిండ్లలోఉంచుకొన్నవారలనుకూడ చంపివేయవచ్చునని కాననముచేయబడినవి- ఇట్లుఇంకనుఅనేకములైనకఠినినిబంధనలుచేయబడుచునేయున్నవి ఆసేనలు ఊరిలోకుచేడినారు-ఇంకను ౧౦౦దలకొలదిమందిఅరెస్టుచేయబడినారు- ఇట్లు ఉరితీయబడినవారలలోబొహిమియా మొరావియా రాజ్యపువ్యవసాయశాఖమంత్రికార్యాలయమందలిఇద్దరుపెద్దఅధికారులుకూడానున్నారు-

నార్వేసైనికమంత్రిమండలివారలు దండయాత్రచేయునుద్దేశముతో జర్మనులు అక్కడరక్షణవ్యవస్థచేసికొనుచున్నారు-ఆ వ్యవస్థసంబంధములగుకొన్నికష్టములనుచేయుటకు వందలకొలది నార్వేజియను జర్మను ప్రతికూలురైన ఉపాధ్యాయులనురావించి పనిచేయించుచున్నారు-

ఇద్దరుజర్మనులను కొందరు నార్వేయులు చంపినందువలన జర్మనుఅధికారులు తమవశములోనుండే నార్వేయులనగ్రామమందునిచంపించినారని మే౩౦వతేదినాటి వార్తలలో నున్నది.

విజ్ఞానవర్ధని.

బప్పారావల్

బప్పారావల్ చాలా గొప్పరాజపుత్రవీరుడు, అతడుఘజనీనిముట్టడించి దాన్ని పట్టుకొనెను. దానిముస్లింసుబేదారైన సలీమున్నుఓడించెను. పైగాఅతనిబిడ్డను పెండ్లాడెను. అతడు క్రీ-శ ౭౨౮ పట్టాభిషిక్తుడయ్యెను. అతడుభారతదేశమునకుబయటనుండు పర్షియాపైదండయాత్రచేసి దానినిగెలిచెను. తురాన్, ఖురాసన్, కాశ్మీరదేశాలనుగూడా జయించెను. జయించినదేశాలలో కొల్లను రాజకన్యకలను పెండ్లాడెను. ఇట్టిబహుభార్యలవలన అయనకు మొత్తం ౧౩౦ మంది సంతానం కలిగెను

... ...

రాణాప్రతాప

అక్బరుచక్రవర్తికాలములో అతనికి ప్రబలప్రత్యర్థి రాణాప్రతాపసింహుడు. అక్బరుదర్బారులో ప్రప్రధమదర్జావాడు ఖాన్ఖానాన్ అనువాడు అతనికుటుంబస్త్రీలను గోసుండాకోటకు మొగల్ సిపాయీలు తీసుకొని పోవుచుండగా అమర్ సింగుయువరాజువారిని ఖైదీగాపట్టుకొని ప్రతాపసింహునివద్దకుతీసుకొనిపోయెను. రాణాప్రతాపు ఆ స్త్రీలనుకనమాతలవలె మిక్కిలిగౌరవించి వారికితగినమర్యాదలన్ని జరిపించి వారివెంట తనసిబ్బందినిగూడాఇచ్చి పంపివేసెను. ఈవార్త ఖానాఖానాన్ విన్నప్పుడు అతనికిఆశ్చర్యం సంతోషం కృతజ్ఞతలన్నీ ఒక్కమారుకలిగెను. ఆనందమును పట్టజాలక శత్రువైనరాణాప్రతాపుపై స్వయముగాకొన్ని స్తోత్రపద్యములురచించి గానముచేసెను

... ...

చీనా విజ్ఞానం

విజ్ఞానసృష్టిలో మొట్టమొదటిమారు చీనావారు నాల్గుక్రొత్తసంగతులను కనిపెట్టిరి. ౧. కొలపద్ధతి [Compass] ౨-కాగితములు ౩-ముద్రణ ౪-తుపాకిమందు అయితే తుపాకిమందును వారు తుపాకులోనుంచి ప్రయోగించేయుటకు కనిపెట్టలేదు-వారుదానిని పటాకులకు ఉత్సవాలలో కాలిగింపులకు ఉపయోగించుచుండిరి దీనికంటేమంచి ఉపయోగముంకని పాశ్చాత్యులు దానిని తుపాకీలకుపయోగించిరి- ౧౨౦౦ఏండ్లక్రిందట అయుపయోగాన్ని చీనావారిమైనసే బాగా ప్రయోగించి వారినివశపరచుకొనిరి-

... ...

డెయిలీ ఎక్స్ప్రెస్

డెయిలీఎక్స్ప్రెస్ అనే దినపత్రిక ఇంగ్లాండులో ప్రకటింపబడుచున్నది. దానికున్నంతమంది చందాదారులు ప్రపంచంలో మరేపత్రికకున్నూలేరు. ప్రతిదినం ౨౫లక్షలకన్న మించినప్రతికలను అదితనచందాదారులకు అందించుచున్నది. దీనితోపోల్చుకొనినట్లయితే మొత్తం హిందూస్థానములోనిపత్రికలన్నికలిసినా ఇంతమాత్రముపుతుందేమో!

... ...

రాజ్యాంగ సంస్కరణల విషయమై వివాదము

ధర్మవరం నవమాంధ్రమహాసభా విశేషములు

(ప్రత్యేకవిలేఖరి)

[illegible]

స్థాయిసంఘ సభ్యత్వమునకు రాజీ నామాలు

[illegible]

గాంధి మహాత్ముని క్రొత్త పద్ధతి

[illegible]

సుల్తానాబాద్ పరిస్థితులు

(విలేఖరి)

[illegible]

మహిళా విశ్వవిద్యాలయ పరీక్షా ఫలితములు

S. Y. A. (రెండవ సంవత్సర పరీక్ష)

No. 90 [illegible] 3 క్లాసు

F. Y. A. (మొదటి సంవత్సర పరీక్ష).

No. 112 [illegible] 3 క్లాసు

111 [illegible]

113 [illegible] 3 క్లాసు

114 [illegible]

[illegible]

ఎంట్రన్సు (ప్రవేశపరీక్ష)

No. 395 [illegible] 3 క్లాసు

ఎస్, ఎస్, సి.

399, [illegible] 2 క్లాసు

[illegible]

మేహవ్రణములు

[illegible]

బి. మాధవరెడ్డి, [illegible] 252 బి. [illegible]

హైదరాబాదు.

హైద్రాబాదుబజారుధరలు

[illegible]

గమనిక:— [illegible]

చందాదారులకు మనవి

మా చందాదారులు బాకీలు వ్రాయునప్పుడు చందాసెంబరు తెలుపుట లేదు, తమ చెందా సెంబరు తెలుపవలెనని కోరుచున్నాము. ప్రతి కాగితము మీద అంటించబడు కవరుమీద తెలిసి కలరు-

మేనేజరు, గోలకొండపత్రిక

భారతీయ ప్రతిష్టంభన
తొలగించుటకై విజ్ఞప్తి

రూజ్వెల్టుగారికి
ఇండూరుమహారాజుగారి బహిరంగలేఖ

బ్రిటిషు ఇండియాలోను ఇండియా సంస్థానములలోను విరగొట్టుటకై అమెరికా సకల సేనలకు సర్వోత్తమ సేనాధిపతిగా ఉండవలెనని విజ్ఞప్తి చేయుచు మే 26వ తేదీన ఇండూరు మహారాజాగారు రూజ్వెల్టుగారికి బహిరంగలేఖ వ్రాసినారు, అందలి భాగములు క్రింద ఉద్ధరించుచున్నాము.

"శ్రీ శ్రీ రూజ్వెల్టు మహాశయులకు, అయ్యా! ప్రస్తుతము భారతదేశమునకు సంఘటిల్లిన యీ ఆపత్సమయములో భారతదేశమునకు చేయూతనిచ్చి దీనికి కల క్లిష్ట పరిస్థితులను పరిష్కరింపగల అధికారము మీ ప్రభుత్వమునకే కలదని నా విశ్వాసము. ఇట్టి విశ్వాసముతో నేను మరియొక విషయమును కూడ చెప్పుచున్నాను - ఈ సమయములో అమెరికా సహాకారము లేనిచో ఇండియా ఎదుర్కొనుచున్న సమస్యలను పరిష్కరించుట సాధ్యము కాదు.

నేను నా దేశమును బాధించుచున్న సమస్యలు రెండు: ౧-యుద్ధానంతరము రాజ్యాంగ పునర్నిర్మాణము, ౨-ప్రస్తుతము ఇండియా సైనికబలము వృద్ధిచేయుట - ఇందు రెండవ సమస్యను పరిష్కరించుటలో అంతర్జాతీయ సహకారమే ఆధారము కావున మరియొక మార్గము లేదని నా అభిప్రాయము.

కనుక నేను భారతదేశ సమస్యాపరిష్కారవిషయములో చైనా, సోవియట్ రష్యా ప్రభుత్వములతోపాటు అమెరికా ప్రభుత్వమును మధ్యవర్తిత్వమును స్వీకరింప వలెనని కోరుచున్నదని ఇదివరకే నా ప్రకటించితిని.

ఈపరిస్థితులలో చైనా, రష్యా, అమెరికాల ప్రతినిధులు ఇండియాకు వచ్చి పరిస్థితులను పరిశీలించి ఒకపరిష్కారపద్ధతిని నిర్ణయించినచో అట్టి పద్ధతిని ఆమోదించుటకు బ్రిటను భారతదేశములు సంసిద్ధములై యుండగలవు.

నేను భిన్నాభిప్రాయులై తమ క్రింద గుమిగూడియున్న భారతీయులకు ఏవిధమున చేసినను పరిష్కారవిధానము నొసంగజాలరు. అతిశీఘ్రముగ వారిలో ప్రోత్సాహము కలుగవచ్చును. ఇంతేగాక అట్టిపరిష్కారవిధానమున బ్రిటీషు వారిపైనుండి కొంత బరువును కూడ దించినట్లగును.

నా పూచీ

పై రీతిని ప్రాతినిధ్యము చేయునట్టి సాధ్యతతో గూడి ప్రాతినిధ్యపువాక్యములు - ఈ విధముగ సాచిత్ర శుద్ధిని ప్రకటించుటకై ఈ క్రిందివిధముగా నా పూచీని ఇచ్చుచున్నాను.

ఇటి అంతర్జాతీయ పరిష్కారసంఘము వారు ఎట్టి నిర్ణయమును చేసినను దానికి బద్ధులైయుండుటకు మా ఇండూరు సంస్థానపక్షమున నేను పూచీ పడుచున్నాను. ఇంత ధైర్యముతో చెప్పుటకు కారణమేమనగా నేను ఈ సంస్థానపరిపాలకులలో ప్రత్యేకత గలవాడను. సంపూర్ణముగా అంతర్జాతీయవాదిని ప్రజాస్వామ్యవాదిని.

కనుక మహాశయా! నేను సూచించిన ప్రకారము మీరు మధ్యవర్తిత్వమును స్వీకరించుటకు ఇష్టపడినచో మీ అధ్యక్షతక్రింద యుండగా మీ వారసులకు మొదలగు వారి యెడల భక్తి చూపవలెను - ఈవిషయము వలన చైనా రష్యాల వారి సహకారము లభించును.

పైవిధముగ మీరు ప్రకటించినయెడల తక్షణమే భారతీయులు దేశభక్తి సైనికులై స్వదేశ క్షేమమునకై స్వాతంత్ర్యమునకై ఎట్టి త్యాగము చేయుటకైనను సంసిద్ధులగుదురు. [illegible] భారతీయులకు ప్రోత్సాహకులుగా మీ సహకారము కోరుచున్నాను-

---

పాకిస్థాన్ పద్ధతి

రైటానరబుల్ శ్రీనివాస శాస్త్రిగారి అభిప్రాయము

బెంగుళూరు హిందూమహాసభ కార్యాలయ ఆధ్వర్యమున అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షులగు వీరసావర్కరుగారి షష్ఠ్యబ్దిపూర్తి ఉత్సవము సందర్భములో వెలువడిన సంచికకు ఉపోద్ఘాతము వ్రాసిన రైట్ ఆనరబుల్ వి. యస్. శ్రీనివాసశాస్త్రిగారు ఉపన్యసించుచు సావర్కరుగారు భారతదేశ స్వాతంత్ర్యము కొరకు చేసిన సేవలను గురించి సంపుటములో అది చరిత్రకు ప్రాయమయినదని - తర్వాత శాస్త్రిగారు పాకిస్థాన్ పద్ధతి ఖండనను దీర్ఘముగా చేసిరి.

క్రిప్సుగారి పథకములో ఈ పద్ధతి నాచరించవలెనను ధ్వని గాఢముగా నున్నది - పాకిస్థానమునకు ఒప్పుకొనుటకు వి. రాజగోపాలాచారిగారు అవలంబించి ప్రచారము చేయుచున్న ఈ పద్ధతిని నా ఒప్పుకొనజాలనని శాస్త్రిగారు చెప్పిరి - భారతదేశము విభజించబడినచో దానిగొప్పతనము పోగలదు - పాకిస్థాన్ ప్రతిఘటనకు ఎవరుగాని హిందూమహాసభలో చేరవలసిన అవసరము లేదు - నిరంతరము ప్రభుత్వముతో ఒత్తిడిచేయుటవల్ల ముస్లింలీగువారికి వారి జనసంఖ్యకు మించిన ప్రాముఖ్యమైన స్థానమును ఎక్కువగా నే చేకూర్చినది. ఇప్పుడు దానికి వ్యతిరేకముగా ముసల్మానులు అత్యాశతో తొందరపడి ఒత్తిడిచేయుటకు మహాసభ అవసరమై నదని నేను ఒప్పుకొనుచున్నాను - లీగువారొక్క అపసవ్యమైన వైఖరి మహాసభయొక్క నిర్మాణవిధానమును మార్చివేయజాలదు - కాని నేను మాత్రము ఒక్కటి చెప్పదలచినాను. మహాసభయొక్క పద్ధతి న్యాయమైనది కాదనియు, యుక్తమైనది కాదనియు నా అభిప్రాయము. వాదనలు ఎప్పుడు వచ్చినాయని ఎదురుచూచుచున్నాననిరి.

ముస్లింలీగుతో అన్నిటిలో ఏర్పరచుకొన్న ఒడంబడిక, అందులో ప్రత్యేక నియోజకవర్గములకు జనసంఖ్యకు మించి రావలసిన స్థానాలు, పై ఎక్కువ స్థానాలను ముసల్మానులకిచ్చుటకు ఒప్పుకొనుట - ఈ విధమైన శాస్త్రిగారు అది ముందు నడిచిన దానికంటె చెడు, పాకిస్థాన్, ప్రత్యేక పాకిస్థాన్ అని ఈ ప్రకారముగ కోరికలు బహిరంగముగ కొనసాగించిరి. ఈవిధముగ చేసిన ఫలితము [illegible]

ప్రభుత్వమునకు
జవహర్లాలు గారి హెచ్చరిక

పండిట్ జవహర్లాల్ నెహ్రూగారు మే 31వ తేదీన ఝాన్సీనగరములో ఒక బహిరంగసభలో ఈవిధముగా ఉపన్యసించినారు-

నేను ప్రభుత్వమువారు తామవలంబించుచున్న నిర్బంధవిధానమును మార్చుకొనవలెనని హెచ్చరించుచున్నాను.

కొంతకాలమునుండి గాంధిమహాత్ముడు తీవ్రతరములగు వ్యాసములను వ్రాయుచున్నారు - వారిసంకల్పపరిణామము అంతరంగము తెలియవలసి యున్నది.

ఇంతకుపూర్వము అంతర్జీవనమైనయట్టి మహాత్ముని భావనకై నేను విశ్వసించుటకు కారణము లేకపోలేదు - భారతప్రభుత్వమువారు ఉత్తరోత్తరా అభివృద్ధిగా సాగించుచున్న ఆటనీతి, బర్మాయందలి భారతీయుల విషయమై వారుచూపిన నిరాదరణ మునుగలిగినవి మహాత్ముని మనస్సుమారుటకు కారణములైనవి.

ఇప్పుడు కాంగ్రెసుగాని, మహాత్ముడుగాని ఎట్టియుద్ధమును ప్రారంభించుకొని పక్షాల ప్రాముఖ్యము వహించుటలేదు. కాని పాలక వర్గము కష్టము నాటనాటికి హెచ్చుపెరుగుచుండగా గాంధిమహాత్ముడు కన్నులారచూచి యూరకుండగలుగునా?

వ్యాపించుచున్నవని - పైన చెప్పిన ఒడంబడికపై తాముకూడ సంతకము పెట్టియుండినచో, ముసల్మానులు హిందువుల యందు విశ్వాసము పొంది తమకు ప్రత్యేక నియోజకవర్గములను తొలగించవలెనని కోరువరకు వాటిని తొలగించరాదని అభిప్రాయపడి ఉన్నదనియు, అందుచే తాను హిందూమహాసభలో చేరజాలననియు మరియు లీగువారి ఆవశ్యకముగ నున్నను హిందూమహాసభవారు న్యాయము పొందుటగాని దెబ్బకు దెబ్బ అను పద్ధతివలన తీయుటగాని కలదని తనకభిప్రాయము లేదనియు, అందుచేతనే తాను హిందూమహాసభను లీగువారికి మధ్యవర్తిగా నుండి వివాద పరిష్కారము చేయగలరో ఎవ్వరు చెప్పజాలరని తెలియజేసిరి-

పాకిస్థానమునకు ఒప్పుకొనుట అన్యాయము - అది మాటలకు కూడ ఇవ్వదగినది కాదు. భారతదేశమును భూగోళము రాజకీయముగ్గా ఒకటే - తెలుగు వైద్యాని కైన ఐకమత్యమే యుండెను - బ్రిటిషు ప్రభుత్వముతో భారతదేశమునకు రాజకీయ ఐక్యము కలిగినది - ఇప్పుడు స్వాతంత్ర్యము కోరిన స్వాతంత్ర్యము సిద్ధించినచో భారతదేశము ప్రపంచములో అన్ని దేశములతో సమానముగ నుండదగినది - బ్రిటను సామ్రాజ్యములోని దేశములన్నిటిలోను అప్పుడిదేశము అగ్రస్థానములో నుండగలదు - ఇంగ్లాండుతో సమానమైన అధికారమును సంపాదించుకొనుటకు గల దానివన్ని గుణములున్నవి. అటువంటి స్థితిలో నుండగలదు - స్వాతంత్ర్యము లేని ఐకమత్యము ఐకమత్యము లేని స్వాతంత్ర్యము తనబుద్ధికి తోచుటలేదని శ్రీనివాసశాస్త్రిగారు చెప్పిరి. ఒకటి లేక ఒకటి తీసికొని చూడవలసినది - బ్రిటను తో సమానమైన అధికారము కలిగి తక్కువదేమియు లేకున్నదానికంటె ఎక్కువ అధికారముగల డొమినియను గా భారతదేశముండవలెనని తలచెదరనిరి.

ఈదేశములో హిందూముసల్మానులు అనేక సంవత్సరములనుండి నివసించుచున్నారు - ఇక ముందు కూడ ఉండగలరు - ఈ రెండు వర్గముల వారు ఐకమత్యముతో జీవించుచు, దేశము స్వాతంత్ర్యము ననుభవించు రోజు ఎప్పుడు వచ్చునో. అది చాలమంది నమ్మకము - ఈ నాడు హిందూముసల్మానులను విడదీసే శక్తులు వారి మధ్య పనిచేయుచున్నవి - అసలు వీరికి ఐకమత్యము రాదు - అమెరికాకు పూర్వము అధ్యక్షుడుగ నుండిన ఉడ్రోవిల్సన్ గారి స్వయంనిర్ణయ సూత్రమును గాంధిమహాత్ముడు ఒప్పుకొనుటతో చిక్కు ప్రారంభమైనది - దురదృష్టవశాత్తు లీగు సంధిలో ఉండినటువంటి ఈ స్వయంనిర్ణయ సూత్రమువల్ల అనేక చిక్కులు కలిగినవి. ఇప్పటి యుద్ధమునకు కూడ ఈ సిద్ధాంతము కారణమని తోచుచున్నది - ఈ సిద్ధాంతము భారతదేశ రాజకీయములలో విషముగ ప్రవేశించినవి - ఇదియిప్పుడు భారతదేశములో అభివృద్ధి చెందియుండు ప్రతి రాజకీయపక్షమున్ను తనదేశములో ఒక భాగమును ఖండము చేసియివ్వవలెనని కోరునంతటిదాక ముదిరినది - సావర్కరుగారు ఈసిద్ధాంతమును సమర్థించలేదు-

కాంగ్రెసు అంటే గాంధిగారు, గాంధిగారంటే కాంగ్రెసు అయినట్లె హిందూమహాసభ అంటే సావర్కరు, సావర్కరు అంటే హిందూమహాసభ కావలెనని శ్రీనివాసశాస్త్రిగారు కోరుచు తమ ఉపన్యాసమును ముగించిరి-

---

ప్రభుత్వమునకు ఇకనైనా తెలివిరావలెను! నేటి స్థితినైనను చూచి ప్రభుత్వమువారు తాము ప్రయోగించుకొనుచున్న మాటమీదనిలుపదలచుకొనవలెను. నేను వారి చర్యను ప్రతిఘటించితీరుదును - ఏ రాష్ట్ర ప్రభుత్వమయినను తమమాట నీతి ప్రయోగముచే ప్రజలచిత్తస్థైర్యమును భగ్నము చేయుదలచినచో ఆ రాష్ట్ర ప్రజలు అట్టి ప్రభుత్వవిధానమును ప్రతిఘటించితీరుదురు-

నేడు మనము క్లిష్టపరిస్థితులలో చిక్కియున్నాము - ఈస్థితిలో మనము ప్రభుత్వమును ప్రతిఘటించితీరవలసి వచ్చినచో మనదేశములో విదేశీయులను ఆహ్వానించుటకు స్వాగతమిచ్చినట్లే యగును - కాని ప్రభుత్వము గౌరవపద్ధతులలో మన సహకారము పొందుటకై ఏ ప్రయత్నమును చేయుటలేదు - ఎప్పటికిని పాతపద్ధతులనే పట్టుకొని ప్రాకులాడుచున్నది!

రష్యా చేసాగించిన యుద్ధమును మనము కోరకున్నాము - వారిపై మనము చూపుచున్న సానుభూతి పైనుండి చూపుచున్న కపటములేని అభిమానమును మనము ఏండ్లనుండి యెరుగుదుము - నేను నా మనస్సు లో మనము జపాను పై ద్వేషభావమును ప్రకటించవలెను-

సామ్రాజ్యతత్త్వము ముక్కముక్కలుగా తునిగి పోవు కాలము దాపురించుచున్నది - అదియును తన్నుతానుగా తీర్చుకొని నశించిపోగలదు - కానియీ సమయములో మనము అదనుకనిపెట్టి ఇదేసందుగా మనముకొని మన దేశములో క్రొత్త యజమానులను నెలకొల్పగలరు - అట్టిపని జరుగకుండునట్లు దేశీయులందరును జాగరూకులై యుండవలెను."

నపుంసకతైలం

బాల్యములో నుష్టిమైథునముచేతను రంకులో గనులోచేతను నరములు బలహీనతచెందినవారికి ఈ ఔషధము దివ్యౌషధము. వృద్ధులకున్నూ నరము యువ్వనశక్తినిచ్చి సంభోగశక్తిని కలిగించును. 1సీసా రూ 10 వి. పి. 0-8-0 అర్ధసీసాలు దొరకవు.

బంగారు నపుంసక తైలము

పై తైలంకంటెను అందులో గొప్ప విలువగలిగిన అసలు కేసరి కస్తూరి అంబరు మేలిమి బంగారు రేకులు కలియుటచేత ప్రతిదినం సంభోగించినను అంగము చిన్నదిగా అప్పటికప్పుడు తైలంరాసిన 1-2 నిముషములలో తక్షణమే గట్టిపడును. అనేకులు ధార్మికులు శ్రీమంతులు మహారాజులు జాగీర్దారుచేత ప్రతిదినం వాడబడి పరీక్షించబడిన అద్భుత తైలము 1సీసా రూ 25-0-0

హైదరాబాదు తైలమందు
రనిమిషములలో గుణంతెలుపకపోతే సొమ్ము వాపసు
సీసా రూ 1 వి. పి. 0-8-0

సుఖనిద్రామృతం

రాత్రి నిద్రపట్టనివారికి దుర్బలమగు దుస్వప్నములు చెందు చేదిచేసి కండ్లుమంటలు, తలనొప్పి, మలబద్ధకము, జ్వరం, అజీర్ణము, శిరోవాతవ్యాధులు అంతివాతం మధుమేహం నపుంసకత్వం, మూర్ఛరోగం, భగంద్రం, శుక్రనష్టం పోగొట్టును. జ్ఞాపకశక్తి పెంచును. ఈమాత్ర రాత్రి ఒకటి తీసుకున్న 10నిమిషములలో హాయిగా సుఖనిద్ర వచ్చును ఏమరుగు ఎక్కడకూ పోవలసిన పనిలేదు. ఒకమాత్రలోనే ఉదయము నకు గుణము మాత్రము.

1సీసా రూ 5 వి. పి. 0-8-0

గర్భనిరోధిని

అతిసంతానము దరిద్రహేతువు నూతనదంపతులకు సౌఖ్యమున్నను, గర్భముచే మాతాశిశువులకు ప్రమాదము. ఏమాత్రము వ్యసనము లేకుండ వెంటనే గర్భం కలుగకుండుటచే యౌవనస్త్రీలు తమ అందచందములను చెడగొట్టుకొనకున్నారు. ఈమందును సేవించిన శరీరారోగ్యమునకు భంగము లేదు 1,2 సంవత్సరములవరకు గర్భంరాకుండా వాడుటకు రూ. 5 ౹౹ 4,5 సంవత్సరములకు గర్భంరాకుండా రూ10 జీవితంలో ఎప్పటికి రాకుండా వాడుటకు రూ25లు. వి. పి. 0-8-0 దర్శిలా అనేక ఇష్టమైన మందులు బయలు దేశ చున్నను మామందు ప్రాశస్త్యత గమనించండి.
డాక్టర్ రత్నం-ఇండీ సన్సు మెడికల్ హాల్,
[illegible]
(బ్రాంచి - కాయసిద్ధి కల్పాశ్రమం మార్కెట్ పేట, నల్గొండ)

తోటల ఆనందము

నీ శక్త్యానుసారము నీవు పాటుబడిన యెడల మన దేశములో ఆహారవిషయమై చింత యనవసరము. నీకొక తోట యున్న యెడల, చిన్నదైనప్పటికిని, నీవుకనీసము యుద్ధభయమునుండి యైనను విముక్తుడవు కాగలవు.

నీవు తిను యాహారము నిన్ను సరియైన ఆరోగ్యములో నుంచనియెడల నవ విహారసౌఖ్య మనుభవించలేవు. ఇప్పుడే నాటకాలమునకు ఏర్పాటు చేయుము. చెడిపోనివియు, తొందరగా పెరుగునవియునగు బంగాళాదుంపలు, ఉల్లిపాయలు, అరటికాయలు, మరింకేదైనకూరగాయలు పండించే ప్రయత్నము చేయుము.

అధిక ఆహారము పండించుడు

హిందూదేశపు యద్ధోద్యమును తయారుచేయుడు.

"నవ్యభారతి" ప్రథమవార్షికోత్సవము

౧౯౪౨ సం. మే-౨౯వ సాయంత్రము ఎనిమిదిగంటలకు తెనాలిశాలాశా రేశేంద్రపాదునందున్న నవ్యభారతి ప్రథమవార్షికోత్సవము శ్రీ కల్లూరి చంద్రమౌళి బి-యస్-సి-ఎం-యల్-ఏ- గుంటూరుజిల్లాబోర్డుఅధ్యక్షులుగారి అధ్యక్షతను అతి వైభవముగాజరిగెను. ఆంధ్రదేశగ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు సభను ప్రారంభించిరి- సభాసందర్భమునవిచ్చేసిన శ్రీ-కె- వెంకటస్వామి నాయుడు బి-ఏ-బి-యల్ (మదరాసు లెజిస్లేటివ్ కౌన్సిలు ఉపాధ్యక్షులు) గారిని అధ్యక్షులను ప్రారంభకులను గోల్కొండ పత్రికాధిపతులు శ్రీ సురవరం ప్రతాపరెడ్డి బి-ఏ-బి-యల్-గారిని నవ్యభారతి ఉత్సవముతోగొంపోయిరి. గురుకులాశ్రమవిద్యార్థి విద్యార్థినుల ప్రార్థనలతో సభప్రారంభమాయెను. అధ్యక్షులు ప్రథమమున ప్రారంభకులను సభికులకు పరిచయము చేసినప్పుడు శ్రీ సర్వోత్తమరావుగారి త్యాగమును కార్యదీక్షను కొనియాడిరి. వారు చేసిన జాతీయవిద్యావిషయక మైనకృషిని సభికులకు ఎరుకపరచుచు సభను ప్రారంభింపకోరిరి. సభా ప్రారంభకులు ఆ ధదేశమందు జరిగిన జాతీయవిద్యా ప్రచారప్రయత్నముల విపులీకరించిచెప్పి స్వతంత్రభావము తీర్చుడిపినప్పుడ మనకువిద్యాస్వాతంత్ర్యము కలుగలేదనియు, మనవిద్యావిధానమందు క్రమానుగతమైన కొన్నిమార్పులు జరిగినను కొంతఅభివృద్ధికలిగినను అదిప్లాటూకి ప్రజాపముదాయమునకు రైతులోకమునకు ఉపయోగపడి వారినిఆకర్షించుటదిగ లేదనియు వారిఅవసరములకుతో దృష్టి వారిపిల్లలనాకర్షించి వారితోసంబంధమేర్పరుచుకొనవిద్య ఆవశ్యకమనియు వారిఅంతశ్శక్తులవికసింప జేయుదనియు ప్రస్తుతపు విద్యావిధానమును ప్రభుత్వాధీనమునను తదధీనస్థానికసంస్థల యాధీనమునునుండి దూరస్థితయాజమాన్యమున నడుచుచూ యీనువాయంత్రమునకు చక్రములైనటుగుడునడజేయును- అందువలనగలుగు నష్టమును బాగముమునివారించి సరిదిద్దుటకయిట్టి స్వతంత్రవిద్యాసంస్థలు ఎల్లకాలములండి లేదంలయును- రైతైన ఎదేశ్యగాకీవిషయాను కొంతకు కొంతర్యై స్వాతించియే యిట్టిస్వతంత్ర విద్యాసంస్థను స్థాపించియున్నారు- ఈసంస్థకువిద్యార్థులను పరీక్షలకుతయారుచేయుటే ప్రధానోద్దేశముగాకున్నను పట్టములబొందగోరు వారికవకాశము కలిగించుటకై కాశీవిశ్వవిద్యాలయపరీక్షలకు అవకాశముండునట్టివిధానమును సంకల్పించినారు- ఇట్టి స్వతంత్రవిద్యాసంస్థలకుస్థానికులు అంధ్రదేశీయులే గాక ప్రభుత్వముస్థానికసంస్థలు సాయపడవలసినఅవసరమెంతేనిగలదనియు శ్రీలుయిట్టిసంస్థలకు తమపిల్లలను మగపిల్లలేగాక ఆడపిల్లలను కూడపంపి విజ్ఞానవంతుల వీరవనితలన్పృష్టికితోడ్పడవలసినది గాకోరిరి-

నవ్యభారతివిద్యావాకులతరపున శ్రీ పాతూరి నాగభూషణముగారు నవ్యభారతిప్రథమసంవత్సర కార్యనివేదనను సమర్పించిరి-

తదుపరి శ్రీ-కె- వెంకటస్వామి నాయుడుగారు యీవార్షికోత్సవసభలో తాముపాల్గొనకలిగినందుకు మహదానందమునుతెల్పుచూ విద్యాలయమునందు స్వదేశీదీక్ష అచరణయందున్నందుకు ప్రాముఖ్యతనిలో సంతసించుచుంటిమనియు జాతీయమార్గమున సంస్థనుకడుపుతూ ఉత్తమపరిణామముగలిగింపజేవననియిట్టిసంస్థలకు ప్రజలెల్లరు సహాయపడవలసియున్నదనియు తెల్పుతూ చిరతప్రాయమందున్న నవ్యభారతిశాశీర్వదించుచు తమోపన్యాసమును ముగించిరి.

శ్రీ చంద్రమౌళిగారు అనవసరమగు పనివాద తెల్పుచూ ౨౬-వ మహాసభాధ్యక్షతవహించుచున్న తమ యీప్రాంతమునకరుదెంచిన సురవరమ్ ప్రతాపరెడ్డిగారిని అధ్యక్షులుగా నియోగించిరి-

శ్రీ ఉన్నవరాజగోపాలకృష్ణయ్యగారు (అంధ్రరాష్ట్రహిందీప్రచారసభకార్యదర్శి) హిందీభాషావశ్యకతనుగూర్చి విపులముగామాట్లాడిరి-

అధ్యక్షులు-రెడ్డిగారు పాశ్చాత్యవిద్యాప్రభావము ఏతద్విద్యాప్రదేశప్రచార ప్రధానోద్దేశమును వివరించిచెప్పి విద్యార్థిజీవితమున గురుకులావసరమెట్టి ప్రయోజనము స్త్రీవిద్యాప్రచారావశ్యకతను నిరూపించుచు విద్యార్థులు విద్యార్థినులు వివిధకళలతోపాటు ప్రథమకర్తవ్యమందు శిక్షణపుండవలవనయవసరమును విశదీకరించిరి-

పిమ్మటఅధ్యక్షులకు సభికులకు నవ్యభారతితరపున అంధ్రదేశగ్రంథాలయ సంఘకార్యదర్శి శ్రీ టి-నాగభూషణము (డిప్ లిబ్)గారి అభివందనముతోసభ సమాప్తమయ్యెను-

---

జి. రఘునాథమల్
బ్యాంకర్

అబిడ్‌రోడు హైద్రాబాదు-దక్కన్.

అన్నిరకముల బ్యాంకు వ్యవహారములు వరసన్యాయ పద్ధతులలో జరుపబడును.

బ్రాంచి ఆఫీసు — మున్సిపాలిటీ సికింద్రాబాదు. శాఖ — [illegible] హైదరాబాదు

సవాలు జవాబులు

చీనా ముస్లింనాయకులైన ఉస్మాన్‌ఊగారు హైద్రాబాదులో ఎక్కువకాలంఉండినారు. వారు-అతిథిగా వారు హైద్రాబాదుముస్లింమార్వాలతో మాట్లాడినారు. కొన్నిసవాళ్ళకు వారిచ్చినజవాబులిట్లుండెను-

స-చీనాముస్లిములకు మీరు హజ్జచేయుటకు దమకు?

జ-అంతదూరంపోవుటకు మాకుశక్తి చాలదు-

స-మా చీనా భాయీని మాలో చేయమని చాలాఅనరించినాము-

జ-దేవుదాన, హాకుముఖ్లేకున్నది- సల్తనత్ అసఫీయా ఇస్లామియాలోనికివచ్చినతర్వాత నాకు చాలాఆనందమైంది-

జ-బహుళామీరు మ-ఖు-వ- నిజాంప్రభువుగారిని దర్శించియుంటారు-

జ-దేవునికిధన్యవాదాలు! అలాహజ్రత్ నిజాంగారిదర్శనభాగ్యము నాకబ్బినది-శ్రీవారు హైద్రాబాదుకు అందుముఖ్యంగా ముసల్మానుప్రపంచానికి పూజ్యస్థానమందున్నవారు-దక్కన్ సుల్తాన్ గారి మిశతీరవం నాహృదయములో నాటుకొన్నది-

స-మీరు ఖు-వ- బిరానుయువరాజుగారిని దర్శించుకొన్నారా?

జ-వారుచాలా దూరదృష్టికలవారు-చాలా ఉత్తములు-

స-మీదేశంలో అరబ్బీబోధయెట్లున్నది-

జ-దైవానుగ్రహాన మా వద్దమతపాఠశాలలున్న వి-మేము అజహార్ విద్యాలయానికి విద్యార్థులనంపియుంటిమి- వారచ్చటనేర్చివచ్చి మాలో అరబీవిద్యను వ్యాపింపజేయుచున్నాను-కాని హైద్రాబాదుకు వచ్చిన తర్వాత ఉస్మానియా, నిజామియావిద్యాపీఠాలకుమా విద్యార్థులను పంపవలెననుకొన్నాను-ఉస్మానియాపరిపాలనఫలితంగా ఇచ్చట విద్యబాగా వ్యాపించింది-

స-మీరు చీనాకు వెళ్ళినతర్వాత మా చీనా భాయీలకు మా సలామును మట్టి చెప్పండి-

జ-షీ-అదినా ముఖ్యటి పనిగా ఉండును-

మోటారుయింజనులకు కిరసనాయిలు నిషేధము

మోటారులయింజనులకు కిరసనాయిలుమువుపు దుఎక్కువగా వాడుచున్నట్లు తెలిసినట్లు వాడరాదని నిషేధించినారు. మోటారు స్పిరిటును నష్టమునగావాడుకొనునట్లుచేయుటకై ఈ ప్రభుత్వమువారుచేసినఏర్పాటులకును, ఉత్తర్వులనిబంధనలకును అట్టివాటికవ్యతిరేకమనివారు గావించిన ఒకప్రకటనలోనున్నది-కిరసనాయిలు వాడుకవల్ల మోటారుయింజనులు చెడిపోవును-మున్నయు కిరసనాయిలునమృద్ధిగాదొరకుటలేదు. అట్టి దానివి మోటారుయింజనులకు ఎక్కువగావాడుచో కంతలకుదీపాలకు అవసరమగు కిరసనాయిలు ధర ఎక్కువయై బీదజనులకు కష్టమేర్పడగలదు. అందుకల్ల మోటారులకు కిరసనాయిలువాడుక నిషేధించబడినది-

సర్కారీ జిల్లాసభలు
కర్ణాటకులుకూడ వ్యతిరేకించుట

సర్కారీజిల్లాసభలను గురించి ఆంధ్రమహాసభవారు నాటకీయము పాల్గొనకూడదని నిర్ణయించియుండిరి-కర్ణాటకమహాసభా కార్యనిర్వాహకవర్గమునారుగూడా తీవ్రమైన యీ క్రిందివిధముగా తీర్మానించినారు-

"కర్ణాటకమహాసభవారు సర్కారీజిల్లాసభలను గురించి ఆలోచించినారు ఈసభలు రాజ్యాంగశాసనములోని అంతర్భాగములైయున్నవి- రాజ్యాంగసంస్కరణలు సత్ప్రియకరముగా లేని నిరాకరించియుంటిమి-కావున కర్ణాటకప్రజాప్రతినిధులు ఈజిల్లాసభలలో పాల్గొనరాదు-ఇతరులెవరైన తమసొంతబాధ్యతతో భాగముల్లో తలదూర్చి పనిచేయు మందగలరు"

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

1946 సంవత్సరపు 3 o/o డిఫెన్సు బాండ్లు కొనుటకై సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేకస్కీం.

(1) సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు 1946 సంవత్సరపు 3o/o డిఫెన్సు బాండ్లు ప్రకటింపబడినరేటుప్రకారము యిత్తురు.

(2) బాండ్లకొరకు దరఖాస్తుచేయువారు తాముబాండ్లుకోరిన మొత్తములో ప్రతిశతి 5 వంతు ముందుగా చెల్లింపవలెయును. రు. 100 లకు అంతకుపైనగాని దరఖాస్తులు తీసికొనబడును.

(3) తరువాత బాండ్లమొత్తము యీక్రిందివిధముగా చెల్లింపవలెయును. మొదటి మూడు నెలలవరకు ప్రతిశతి 6 గాని అంతకెక్కువగాని చెల్లింపవలెయును, మిగతమొత్తము దరఖాస్తుచేసిన తేదినుండి రెండుసంవత్సరములలోగా కొన్న వారిసౌకర్యాన వారముచెల్లింపవలెయును.

(4) బాండు విలువపూర్తిచేయుటకై చెల్లింపడిన కిస్తుమొత్తములపై బ్యాంకువారు నాటి 2 1/2 వంతున వడ్డియిచ్చెదరు.

(5) పూర్తిమొత్తముచెల్లించిన తరువాత బాండ్లుయివ్వబడును.

(6) బాండుమొత్తముపూర్తిగా చెల్లించినతరువాత ప్రతిశతి 3 1/2 వడ్డిలెక్కలో, బాండు దియివ్వబడినతేనుండి సరియైనవడ్డి చెల్లింపబడును

(7) బాండుయొక్క పూర్తిమొత్తమును చెల్లించకముందే అవ్యూదలదినయెడల బ్యాంకువారు దానిని మార్కెటురేటుప్రకారము ఏమియు మినహా లేకుండ చెయిచ్చి దానిపైయింకా చెల్లించవలసినపైకమును పట్టుకొని మిగతపైకమునిత్తురు.

హైదరాబాదు-దక్కన్ } మీనేజరు.

20—5—42 } కె. [illegible]